# 8

# మృతుల పునరుత్థానము

*“దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడుచేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు” (యోహాను 5:28, 29).*

మృతుల పునరుత్థానానికి సంబంధించి గత సంస్కృతులలోని మతాల ఉపదేశాలు వేరు వేరుగా ఉండగా, తరువాత జీవితాన్ని గూర్చి వారు ఏదో విధంగా నమ్ముతుండేవారు. ఐగుప్తీయులు, ప్రభువుల, గొప్పవాళ్ళ దేహంను సిద్ధపరచి వారి సమాధులలో సర్వ వస్తు సామాగ్రిని వారికి తరువాత ఉపయోగపడతాయనే ఉద్దేశంతో ఉంచేవారు. “మరణానంతరము ఆత్మ వేరొక శరీరములో” ప్రవేశించుటయను సిద్ధాంతాన్ని గ్రీకులు బోధించారు. యూదుల లేఖనాలు దీని విషయమై సూచించాయే గాని, పునరుత్థానాన్ని గూర్చి తర్కించనొల్లని ఏ బయల్పాటునియ్యలేదు. ఇందువలననే వారి మధ్య రెండు రకాల వివాదాలు బయలుదేరాయి: సద్దూకయ్యులు పునరుత్థానాన్ని నమ్మలేదు (మత్తయి 22:23), పరిసయ్యులైతే పునరుత్థానముందని నమ్మేవారు (అపొ. 23:8). ప్రత్యక్షతలేని ప్రాచీన ప్రపంచం జీవితానంతర బ్రదుకును గూర్చి తన సొంత తత్వాన్ని పెంపొందించు కొనియు నిరీక్షణకు స్థిరమైన పునాది నిర్మించుకోలేకయున్నది (ఎఫెసీ. 2:12; 1 థెస్స. 4:13).

పునరుత్థానముందనడానికి కాదనలేని రుజువును క్రొత్త నిబంధన యిస్తుంది. దాన్ని వర్ణించడానికి ఉపయోగింపబడిన పదాలు *anastasis* (మత్తయి 22:23; లూకా 14:14; యోహాను 5:29; అపొ. 1:22; 2:31), *anistemi* (మత్తయి 17:9; 20ఎ:19; లూకా 16:31; అపొ. 2:24; 13:33), మరియు *egeiro* (యోహాను 5:21; 12:1, 17; అపొ. 3:15). మృతులందరి పునరుత్థానాన్ని గూర్చి ఈ పదాలు సూచింపక పోయినప్పటికి, సందర్భానుసారంగా చేసిన ప్రయోగాన్నిబట్టి, దాని భావము అదేనన్న తీర్మానానికి సులభంగా రావచ్చు.

పునరుత్థానముందని ఉపదేశించే లేఖన భాగాలలో, యోహాను 5:25–29; అపొ. 24:15; మరియు 1 కొరింథీ. 15:22 అనేవి కొన్ని.

## క్రీస్తు లేపబడ్డారా?

క్రీస్తు పునరుత్థానమును, సర్వ మృతుల పునరుత్థానమును క్రొత్త నిబంధనలోని

ముఖ్యమైన చర్చనీయాంశమైయుంది. క్రీస్తు మృతులలోనుండి లేపబడ్డారని, మృతులందరు ఒక దినాన లేపబడతారని బైబిలు బలంగా స్థిరపరచుతుంది (1 పేతురు 1:3, 4). ప్రభువైన యేసు చేసిన బోధలచేతను సూచక క్రియలచేతను అపొస్తలులు బహుగా ఆకర్షితులయ్యారు. ఆయన మరణము వారిని బహుగా కలవరపరచి నిరాశపరచింది, కాని ఆయన పునరుత్థానము, ఆయన మెస్సీయాయని, దేవుని కుమారుడని వారిని స్థిరంగా ఒప్పించింది (అపొ. 2:32-36). మనకు ఎలాగో, వారికిని క్రీస్తు పునరుత్థానమనే సిద్ధాంతం కేంద్ర బిందువైయుంది; ఆయన లేపబడకుంటే (యేసు) క్రీస్తయియుండడు సరిగదా, మనం మన పాపంలోనే ఉండిపోతాం, పైగా క్రీస్తునందు మనకు ఏ నిరీక్షణగాని, మన పునరుత్థానం గాని ఉండదు. పౌలు దీన్ని యిలా సూచించాడు:

> క్రీస్తు లేపబడనియెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములోనే యున్నారు. అంతేకాదు, క్రీస్తునందు నిద్రించినవారును నశించిరి, ఈ జీవిత కాలముమట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారమైనయెడల మనుష్యులందరికంటె దౌర్భాగ్యులమై యుందుము (1 కొరింథీ. 15:17-19).

ఆది సంఘంలోని సందేశము యొక్క ప్రధానాంశము క్రీస్తు పునరుత్థానం (అపొ. 1:22; 2:31; 4:2, 33; 17:18, 32; 23:6). పౌలు ప్రకటన ఏ సూచనయైనను యిచ్చిన యెడల (అపొ. 24:15, 21; 1 కొరింథీ. 15:12), అది సంఘము యొక్క ముఖ్యమైన చర్చనీయమైయుంది. పునరుత్థానానికి శాస్త్రీయమైన రుజువు చూపడం ఆనాటి సంఘానికి ప్రయాసయైయుండలేదు. అలా చేయదలచుకున్నా, అది వారివలన సాధ్యమయ్యేది కాదు. కాని, మృతులలోనుండి లేపబడిన యేసును తమ కన్నులార చూచామని అపొస్తలులు సాక్ష్యమిచ్చారు (అపొ. 2:32; 4:33; 1 కొరింథీ. 15:4-8) - లేఖనములయందు ముందుగా ప్రవచింపబడిన పునరుత్థానము (1 కొరింథీ. 15:4; అపొ. 2:29-31). ఈ సాక్ష్యాన్ని ఆధారం చేసికొని, రోమా సామ్రాజ్యమంతటిలో అరణ్యపు అగ్నిలా సంఘము వ్యాపించింది, ఆనాటి లోకంలోని మారుమూల ప్రాంతాలకు సయితం దూసికొనిపోయింది (కొలస్సీ. 1:23). వారి సాక్ష్యము యొక్క సత్యము వారి హత సాక్షి జీవితాల ద్వారా ప్రకటింపబడింది.

## ఆయన పునరుత్థానము ఏలాటిదైయుంది?

మన పునరుత్థానము ప్రభువు పునరుత్థానాన్ని అనుసరించునదై యుంటుంది గనుక, ఆయన పునరుత్థానాన్ని అర్థం చేసికొంటే మన పునరుత్థానాన్ని అర్థం చేసికునేదై యుంటుంది.

పునరుత్థానుడైన క్రీస్తు శరీరము ఎట్టిదైయుంది? సమాధిలో ఉంచబడిన క్రీస్తు దేహము దేవునిచే తొలిగింపబడింది గాని లేపబడలేదని కొందరు నమ్ముతారు. దీని తరువాత, పరలోక స్వభావముగల ఆత్మసంబంధమైన దేహాన్ని యేసు ధరించుకున్నారని, తన శిష్యులు ఆయనను చూచినప్పుడు, వారు చూచినది ఆయనదే అన్నట్టు కేవలం

భౌతిక రూపంగా మార్చుకున్నాడని వీరంటారు.

యేసు దేహము లేపబడింది కాని మహిమాయుక్తమైన ఆత్మసంబంధమైన దేహంగా అది మార్చబడిందని యితరులు తలంచుతారు. అది పాతి పెట్టబడిన శరీరమే, అయితే భౌతిక సంబంధమైనదిగా గాక, ఆత్మ సంబంధమైనదిగా అది లేపబడిందని, ఆయన పునరుత్థాన శరీరమే మహిమాయుక్తమైన ఆత్మసంబంధమైన దేహంగా మార్చబడిందని, క్రైస్తవులు పునరుత్థానం పొందినప్పుడు అలాటి ఆత్మసంబంధమైన దేహమే వారికుంటుందని వీరు నమ్ముతారు.

భౌతిక కాయాన్ని యేసు ధరించినప్పుడు, ఆయన భూలోకానికి అరుదెంచక ముందు ఆయన అనుభవించిన తన ఆత్మ ఉనికిని శాశ్వతంగా వదులుకున్నారని కొందరు ఉపదేశిస్తారు. శాశ్వతంగా మహిమాయుక్తమైన పునరుత్థానమైన మానవ దేహాన్ని ధరించుకొనడానికి గాను, శాశ్వతంగా తన ఆత్మ ఉనికిని ఆయన వదులుకున్నాడని వారు వాదిస్తారు.

ఇంకా యితరులు ఏమని నమ్ముతారంటే – లేపబడిన యేసు దేహము – సమాధిలో పెట్టబడిన భౌతిక కాయము మార్పులేకుండగనే లేపబడింది. భౌతికము కాని, పరలోకపు పరిధిలోనికి ఆయన ఆరోహణమయ్యేవరకు ఆయన అదే శరీరాన్ని కలిగియున్నాడు అటు తరువాత అది విడువబడిందని.

పునరుత్థానుడైన యేసు కొందరిచే ఎందుకు గుర్తింపబడలేదో (యోహాను 21:4), మూయబడిన తలుపులలోగుండా ఆయన ఎలా వెళ్లగలిగారో వివరించడానికి (యోహాను 20:19) గాను తొలి రెండు భావాలను వారు చేపట్టారు. భౌతికమయ్యింది గాక ఆత్మసంబంధమైన దేహం ఆయనకున్నట్లు ఈ సంఘటనలు చూపుతాయి, గాని, ఆయన మరణానికి ముందు కూడా ఆయన అన్నిసార్లు గుర్తింపబడలేదు (లేక ఆయనను గుర్తు పట్టలేదు) (మత్తయి 14:26); ఆయనను చంపడానికి ఆయనను వెదకినప్పుడు జనసమూహాల్లో గుండా ఆయన దాటుకు పోయారు (లూకా 4:29, 30). ఆయన నీళ్లమీద నడిచారు (మత్తయి 14:26) – దైవికమైన శక్తి సహాయం లేకుండ భౌతిక దేహానికి అలాటిది నిజంగా అసాధ్యమైయుంటుంది.

తన పరిచర్య ఆరంభమందు, తన శరీర పునరుత్థానాన్ని గూర్చి ప్రవచిస్తూ, “ఈ దేవాలయమును పడగొట్టుడి, మూడు దినములలో దాని లేపుదునని [యేసు] వారితో చెప్పెను” (యోహాను 2:19). యెరూషలేము దేవాలయాన్ని గూర్చి ఆయన మాట్లాడినట్లు యూదులు భావించారు, “అయితే ఆయన తన శరీరమను దేవాలయమును గూర్చి యీ మాట చెప్పెను” (యోహాను 2:21). ఆయన మృతులలోనుండి లేచిన తరువాత ఆయన ఈ మాట చెప్పెనని ఆయన శిష్యులు జ్ఞాపకము చేసికొని, యేసు చెప్పిన మాటను నమ్మిరి (యోహాను 2:22). తన శరీర పునరుత్థానమునందు విశ్వాసముంచిన యేసు దాని గూర్చి ప్రవచించారు. ఆయన శరీరము మృతులలోనుండి లేపబడక యున్నట్టయితే, క్రీస్తు అబద్ధ ప్రవక్తయైయుండేవాడే.

పునరుత్థానం తరువాత ఆయనకున్న దేహము సిలువపై ఆయన మరణించిన దేహమే అనడానికి ఆయన చాలినంత రుజువును చూపియున్నారు, ఎలాగంటే, సిలువ

వేయబడినప్పుడు చేయబడిన గాయాలు అతని దేహంలో అప్పటికి చెరుగని రుజువులుగా లేక సాక్ష్యంగా యింకా మిగిలే ఉన్నాయి (యోహాను 20:25–29). ఆయన దేహము స్పృశించి తెలిసికొనదగినదై యుంది (మత్తయి 28:9; లూకా 24:39; యోహాను 20:17, 27లను చూడు). మరియు మాంసము ఎముకలుగల దేహము తనకున్నట్టు తన శిష్యులకు నిరూపించడానికి గాను ఆయన వారియెదుట భోజనం చేశారు (లూకా 24:41–43), "నేనే ఆయనను అనుటకు నా చేతులను నా పాదములను చూడుడి; నన్ను పట్టి చూడుడి, నాకున్నట్టుగా మీరు చూచుచున్న యెముకలును మాంసమును భూతమునకుండవని" ఆయన వారికి తెలిపారు (లూకా 24:39). ఆయన పునరుత్థాన శరీరము సిలువపైనుండి దింపి సమాధిలో పెట్టబడిన కాయమేనని యేసు ఈ విధంగా వారికి బోధించారు. ఎమ్మాయుకు వెళ్లే మార్గంలోని శిష్యులు ఆయనను గుర్తుపట్టలేక పోవడానికి వారి కన్నులు మూయబడియుండడమే కారణం (లూకా 24:16), కాని ఆయన గుర్తు తెలియబడనివాడుగా ఉండడం కాదు. వారి కన్నులు తెరువబడినప్పుడు వారాయనను గుర్తుపట్టారు (లూకా 24:31). ఆయన సంపూర్ణంగా వేరైనవాడైయుండి నట్టయితే, తెరువబడిన కన్నులు సయితం ఆయనను గుర్తించలేక పోయేదే. ఆయన నిజంగా లేపబడ్డాడనే విషయం వారు నిశ్చయంగా ఎరిగియుండేవారు కారు.

ఆయన పునరుత్థానము ప్రశ్నింపబడకుండేలా ఆయన తన్నుతాను సజీవునిగా చాలినంత మందికి కనుపరచుకున్నారు. సాక్షులను పౌలు జాబితాగా చూపుతూ, అందులో ఒక్కసారి అయిదు వందలకు ఎక్కువైన సహోదరులకు ప్రభువు కన్పించినట్టు చెప్పాడు (1 కొరింథీ. 15:3–7). ఏకీభవించిన యిద్దరు నమ్మదగిన సాక్షులున్నట్టయితే, ఒక న్యాయవాదిచేత తర్కింపబడలేని కేసు ఉన్నట్టే. న్యాయస్థానంలో, క్రీస్తు శరీర పునరుత్థానం జయించిన కేసైయుండి, అనేక సాక్షుల సాక్ష్యాధారం మీద కాదనలేని సంభవంగా తీర్చబడుతుంది.

## లేపబడునదేమి?

మన పునరుత్థానము క్రీస్తు ప్రభువు అనుభవించిన పునరుత్థానము వంటిదై యుంటుందా? మన శరీరాలు లేపబడతాయా? మన శరీరాలే లేపబడునవైయుంటే, అవి ఎలాటివైయుంటాయి? మన శరీరాలతో మన ప్రాణాత్మలు జతచేయబడతాయా?

మరణమందు, శరీరము సమాధిలో పెట్టబడినదై (యోబు 21:32), మరల భూమికి చేరుతుంది (ఆది. 3:19). అయితే ప్రాణాత్మ సంగతి అది కాదు. అవి దేహాన్ని విడిచి పాతాళలోకపు పరిధిలో ప్రవేశిస్తాయి (లూకా 16:22, 23).

పునరుత్థానమందు, సమాధులలో ఉన్న దేహాలు యేసు స్వరము విని బయటికి వస్తాయి (యోహాను 5:28, 29). ప్రాణాత్మలు సమాధిలో ఉండవు, గనుక కేవలం శరీరాలు మాత్రమే లేపబడతాయి. ప్రాణాత్మలు సమాధిలో లేక పాతాళలోకంలో ఉన్నవి అక్కడనుండి బయటికి వస్తాయి (ప్రకటన 20:13). అవి యింకను పాతాళంలోనే ఉన్నప్పుడు జీవించినవిగాను స్పృహగలవిగాను ఉన్నాయి కదా. శరీరం లేపబడకపోతే

పునరుత్థానమనేదే లేదు. శరీరాలు లేపబడక పోయేవైయున్నట్టయితే, తొలిగిపోయిన దేహాలను లేపడానికి క్రీస్తు భూమిని సమీపించనవసరముండదు; దానికి బదులు ఆయన పాతాళాన్ని సమీపించి ప్రాణాత్మలను లేపవలసినవారైయుంటారు. ఏదియెలాగున్నా, మృతులను వారి సమాధుల్లోనుండి లేపడానికి క్రీస్తు తిరిగి వస్తారు (1 థెస్స. 4:16; యోహాను 5:28, 29), శరీరం లేపబడుతుందనడానికి యిది మంచి సూచన.

క్రీస్తు తిరిగి వచ్చుటలో, శరీర పునరుత్థానం మాత్రమే గుప్తమైయుండలేదు, కాని శరీరము తిరిగి బ్రతికింపబడుతుందని సూచిస్తుంది: “మృతులలోనుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించినయెడల, మృతులలోనుండి క్రీస్తును లేపినవాడు చావునకులోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింప జేయును” (రోమా 8:11; 8:23 కూడా చూడు). క్షయమైన, ప్రకృతి సంబంధమైన శరీరము – మరణమందు విడిచిపెట్టబడినది – ఆత్మ సంబంధమైనదిగాను అక్షయమైనదిగాను లేపబడుతుంది. “అదే” శరీరము మార్పుచెందుతుంది, ఆత్మ సంబంధమైన ఉనికిలోనికి (1 కొరింథీ. 15:51) శరీరము లేపబడి ఆత్మ సంబంధమైన దేహముగా “అదే” సమయంలో మార్పు చెందకయున్నట్టయితే, మన మందరము (సజీవులం మృతులు) అంటే, క్షయమైన దానిలోనుండి అక్షయతలోనికి, మర్త్యమైన దానిలోనుండి అమర్త్యతలోనికి “నిమిషములో, ఒక కనురెప్పపాటున మార్పు చెందక పోదుము” (1 కొరింథీ. 15:51–54). ప్రాణాత్మలు పాతాళలోకంలో సజీవంగా ఉండినందున, పునరుత్థానం అనేది దేహాన్నే సూచిస్తుంది.

మట్టిలో కలిసిపోయిన, దేహం పునరుత్థానం చెందడం అసాధ్యమని చెప్పి కొందరు ఆక్షేపణ తెలుపవచ్చు. ఆ ఆక్షేపణ దేవుని శక్తిని అలక్ష్యం చేస్తుంది (మార్కు 12:24), మరియు కొంతకాలంలో చనిపోయియుండినవారి సమాధులను ఆయన తెరిచాడన్న వాస్తవాన్ని ఉపేక్షించినట్లౌతుంది. క్రీస్తు సిలువవేయబడినప్పుడు లేపబడినవారు/ఆయన పునరుత్థానుడైన తరువాత యెరూషలేములో ప్రవేశించారు (మత్తయి 27:52, 53). ఆ మృతులను దేవుడు లేపగలిగినప్పుడు, కాలాంతమందు మనందరిని ఆయన లేపగలడు.

## మన శరీరములు ఏలాటివైయుంటాయి?

పునరుత్థాన శరీరము ప్రస్తుతపు శరీరము వంటిదైయుండదు (1 కొరింథీ. 15:37). అక్షయమైనదిగాను ఆత్మసంబంధమైనదిగాను, పరలోక సంబంధి పోలికగా మార్చబడి మహిమతోను శక్తితోను కూడినదై యుంటుంది (1కొరింథీ. 15:48, 49). అది శరీర సంబంధమైనదైయుండదు, ఎందుకంటె – “రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొన నేరవు; క్షయత అక్షయతను స్వతంత్రించుకొనదు” (1 కొరింథీ. 15:50). మనము క్రీస్తువలె ఉంటాము (1 యోహాను 3:2). “సమస్తమును తనకు లోబరచుకొన జాలిన శక్తినిబట్టి ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును” (ఫిలిప్పీ. 3:21; KJV). ఆత్మ జీవులముగా మనము దేవదూతలవలె ఉండి వివాహము చేసుకొనము (మత్తయి 22:30; మార్కు

12:25; లూకా 20:34–36లను చూడు).

మన నిర్మాణము యిక ఎన్నటికిని భౌతికమైనదిగా ఉండనేరదు. పునరుత్థానమందు మనం ఆత్మసంబంధమైన నిత్యత్వపు పరిమాణాల్లోనికి ప్రవేశిస్తాం అది మానవ దృష్టికి అదృశ్యమైనదిగా ఉంటుంది (2 కొరింథీ. 4:18), మనము మరణము పొందని దేవుని పరిథిలోని ఉనికిని కలిగి ఉండిపోతాం (లూకా 20:36).

## పునరుత్థానమందు ఏమి జరుగుతుంది?

మృతుల పునరుత్థానాన్ని గూర్చి అనేక ప్రశ్నలు అడుగుతున్నారు: ఎవరు లేప బడతారు? పునరుత్థానం ఎప్పుడు తటస్థించుతుంది? పునరుత్థానం తరువాత మనం ఎలా ఉండబోతాం? ఈ క్రింది జవాబులు క్రొత్తనిబంధనలో యివ్వబడ్డాయి.

(1) క్రీస్తు తిరిగి ప్రత్యక్షమైనప్పుడు అది జరుగుతుంది (1 కొరింథీ. 15:22, 23; 1 థెస్స. 4:13–18).

(2) మృతులందరు, మంచివారేమి చెడ్డవారేమి – అందరు బ్రదికింపబడతారు (యోహాను 5:28, 29; అపొ. 24:15 చూడు).

(3) ఒకే సమయమందు ఒకే గడియలో నీతిమంతులేమి దుష్టులేమి అందరు లేపబడతారు (యోహాను 5:28, 29).

(4) పునరుత్థానం సమయంలో భూమిమీద సజీవులైయుండు జనులు జీవిస్తుంటారు (1 కొరింథీ. 15:5; 1 థెస్స. 4:17).

(5) భూమిమీద సజీవులై నిలిచియుండువారు కొనిపోబడకముందు (1 థెస్స. 4:16, 17).

(6) పునరుత్థానులైన మృతులు సజీవులై నిలిచియుండువారితో ఆకాశములో ప్రభువును ఎదుర్కొంటారు (1 థెస్స. 4:16).

(7) ప్రభువు యొక్కయు ప్రధాన దూత శబ్దములును వినిపిస్తాయి, బూర మ్రోగుతుంది – సమాధులలోనుండి దేహాలను పిలవడానికి (యోహాను 5:28, 29; 1 కొరింథీ. 15:51, 52; 1 థెస్స. 4:16). లాజరును లేపిన స్వరమే మృతులందరిని లేపుతుంది (యోహాను 11:43).

(8) దేవుని శక్తి మృతులను లేపుతుంది (1 కొరింథీ. 6:14; 2 కొరింథీ. 1:9 చూడు). అటు తండ్రికిని, యిటు కుమారునికిని ఆ శక్తి ఉంది (యోహాను 5:21). అయినా, తండ్రి తన కుమారుని ద్వారా లోకాన్ని ఎలా సృజించారో (1 కొరింథీ. 8:6), అలాగే కుమారుని ద్వారా ఆయన మృతులను కూడా బ్రతికిస్తాడు (2 కొరింథీ. 4:14).

(9) పునరుత్థాన దేహాలు తక్షణమే అక్షయ దేహాలుగా మార్చబడతాయి (1 కొరింథీ. 15:51–54).

పునరుత్థాన దినంలో సంభవించే ప్రధానమైన సంఘటనలు యివి. అది మహా భయానక సమయం, ఘనమైన అనుభవంతో కూడినదైయుంటుంది – నిజంగా మనం ఆ దినం కొరకు సిద్ధపడియుంటే.

## ముగింపు

యేసు తిరిగి వచ్చేటప్పుడు, వారి దేహాలన్నీ ఆత్మలతో జతచేయబడి నూతన ఆత్మ సంబంధమైన శాశ్వత దేహాలుగా మార్చబడతాయి. ఆ విధంగా, మరణము విజయమందు మ్రింగి వేయబడుతుంది, ఆ విజయం క్రీస్తు ద్వారా సాధింపబడింది (1 కొరింథీ. 15:57; యోహాను 11:25; అపొ. 4:2) అంత్యదినమున ఈ సంఘటన సంభవిస్తుంది, "భూమిమీద పంటను" క్రీస్తు కోయవచ్చినప్పుడు, ఆ దినము ఎప్పుడు వచ్చునో మనకు తెలియదు గనుక సిద్ధంగా ఉందాం!

---

సూచన

[1]ఆది. 35:18; ప్రసంగి 12:7; 1 రాజులు 17:21, 22; లూకా 23:46; యాకోబు 2:26లను చూడు.